ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూం ప్రారంభం
హాజరైన సినీ నటుడు సుమన్

వివరాలు 7లో




# నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 8 అక్టోబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


# శుభకార్యాలకు వేళాయె..

## మూడు నెలలు.. ముహుర్తాలే.. 25 రోజులు శుభ ఘడియలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** దసరా ఉత్సవంతో పాటు శుభకార్యాలకు మంచి ఘడియలు వచ్చాయి. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లో సందడి మొదలైంది. ఈ నెల నుంచే శుభమూర్తాలు షురూ అయ్యాయి. అక్టోబరులో 12,13,16,20,27, నవంబర్‌లో 3,7,8,9,10,13,14,16,17, డిసెంబర్‌లో 5,6,7,8,11,12,14,15,26 మూడు నెలల పాటు శుభ ముహూర్తాలకు తేదీలు అనుకూలంగా ఉన్నాయని పురోహితులు చెప్తున్నారు. దీంతో పల్లెలు, పట్టణాలకు పెళ్లి కళ వచ్చేసింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు ఉండటంతో పెద్ద సంఖ్యలో పెళ్లిళ్ళు,



గృహప్రవేశాలు, ఇతరాత్ర శుభ కార్యక్రమాలు జరగనున్నాయి. గత ఐదేండ్లలో జరిగిన వివాహాలతో పోల్చితే అత్యధికంగా ఈ మూడు నెలల్లో సుమారు 5 వేల పెళ్లిళ్లు జరగనున్నట్టు ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. ఇందుకోసం అడ్వాన్స్ బుకింగ్లు కూడా పెరిగాయని అంటున్నారు. అయితే మూడు నెలలు కలిపి సుమారు 25 రోజుల పాటు మంచి ముహూర్తాలు ఉండటంతో భాజా భజంత్రీలు, మండపాలను అలంకరించే వారికి, కేటరింగ్ వారికి కూడా ఓ రైంజ్‌లో ఆర్డర్లు మొదలయ్యాయి. బట్టలు, బంగారం దుకాణాల్లో అమ్మకాలు భారీగానే పెరిగినట్టు వ్యాపార వర్గాలు అంటున్నారు. బంగారం ధర పెరిగినప్పటికీ నూతన వధువులకు నగలు చేయించుకునేందుకు ఆర్డర్లు ఇస్తున్నారు.

### గ్రామీణ క్రీడల అభివృద్ధి

# లక్ష్యంగా పని చేస్తాం.

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాద్ అక్టోబర్ 7(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. సోమవారం రోజున,నవంబర్ మాసం లో నిర్వహించనున్న సీఎం కప్ కు సంబంధించి గచ్చిబౌలి స్పోర్ట్స్ అధికారి అలెగ్జాండర్, ర్యాలీ నోడల్ అధికారి సీఐ కన్నం మధుబాబుల ఆద్వర్యంలో ఒలంపిక్ జ్యోతి ర్యాలీ,జిల్లా కేంద్రానికి చేరుకోగా జిల్లా క్రీడల అధికారిని రమాదేవి అధ్యక్షతన ర్యాలీకి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ దాసరి వేణు, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి తో కలిసి క్రీడా జ్యోతి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తారీఖు వరకు ర్యాలీ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను అభివృద్ధి చేయడానికి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి కప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రీడలతో క్రీడాకారులు సమూహ, క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రీడల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు మాజీ జెడ్పిటిసి సంతోష్, మాజీ ఎంపీపీలు బాలేష్ గౌడ్, మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు చరణ్, అబ్దుల్లా, శ్యామ్, కోచులు తిరుపతి, రాకేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రం ఏర్పాటు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 7 (నినాదం న్యూస్ )** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం. ఎల్. సి. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినందున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నందు ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 07- మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం. ఎల్. సి. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన వారు తమ ఓటు నమోదు చేసుకోవాలని, పట్టభద్రుల ఎం. ఎల్. సి. కొరకు ఫార్మ్ 18, ఉపాధ్యాయుల ఎం. ఎల్. సి. కొరకు ఫార్మ్ 19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారాలను నింపి పాస్ ఫోటో, సంబంధిత పత్రాలు జత చేసి తహసిల్దార్ కార్యాలయం / జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమర్పించవచ్చని, ఆన్ లైన్ లో సి.ఈ.ఓ. తెలంగాణ వెబ్ సైట్ లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎం.ఎల్.సి. ఓటు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6 చివరి తేదీ అని, ఈ అవకాశాన్ని అర్హత గల వారు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

### బెల్లంపల్లిలో ప్రభుత్వ

# భూములు కాపాడాలి

### కలెక్టర్ కు ఎంసిపిఐ(యు)నాయకుల ఫిర్యాదు



**బెల్లంపల్లి అక్టోబర్ 7 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్,పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్ లు సోమవారం జరిగిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లంపల్లి నియోజకవర్గంలోని అసైన్డ్,ప్రభుత్వ భూములను కొంతమంది రాజకీయ నాయకుల అండదండల తో,మరి కొందరు అధికారులతో కుమ్మక్కై కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఎటువంటి అనుమతులు తీసుకోకుండా దొంగపత్రాలు సృష్టిస్తు ప్లాట్ లుగా మార్చి అమ్ముకుంటు ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కాజేస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి భూములను కొనరాదు,అమ్మరాదన్న చట్టం ఉన్నపటికీ ప్రభుత్వ నిబంధనలు బెఖాతర్ చేస్తున్నారని,అధికారులు అసైన్డ్,ప్రభుత్వ భూములను గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బెల్లంపల్లి పట్టణంలోని చొప్పరిపల్లి సెక్టార్ కు చెందిన బూడిదగడ్డ బస్తీలోని అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్ సరిగా సెంటర్ తెరవడం లేదని,విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,ఆమెపై పలు పత్రికలలో ఆమె పనితీరు పై కథనాలు వచ్చాయని,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎన్నోసార్లు విచారణ జరిగి షోకాజ్ నోటీసులు ఇచ్చినా,తనకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని,అధికారులను మ్యానేజ్ చేస్తానని,తనను ఎవ్వరు ఏం చేయలేరని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు. వెంటనే ఆమెను విధుల నుండి తొలగించాలని,కార్మిక శాఖకు సంబంధించి నెలరోజుల నుండి ఆన్లైన్ సర్వీస్ పనిచేయక, కార్మికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సైట్ ను పునరుద్ధరించాలని కోరారు.మాదక ద్రవ్యాల అమ్మకాలు జోరుగా బహిరంగంగా జరుగుతున్నాయని అధికా రులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని, వెంటనే కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు బెల్లంపల్లి ఆర్ డి ఓ,సిడిపిఓ,ఎసిపి లతో మాట్లాడి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని వారు పేర్కొన్నారు.

# జిల్లాలో సిఎం కప్ టార్చ్ ర్యాలీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 7 (నినాదం న్యూస్ ):** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3వ తేదీన రాష్ట్రంలోని జిల్లాలను కలుపుతూ ప్రారంభించిన సి.ఎం. కప్ టార్చ్ ర్యాలీ జిల్లాలో కొనసాగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ప్రారంభమైన ర్యాలీ నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం వద్ద ముగిసిందని తెలిపారు.

వివరాలు 8లో

# కొల్చారంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పర్యటన



వివరాలు 7లో

**కొల్చారం అక్టోబర్ 7 (నినాదం న్యూస్)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కోల్చారంలో సోమవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండలంలోని వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. ‘ర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ ఎందుకుల కృష్ణ, పాంద్ర వెంకటేశం, ప్రజలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం ధర్నా




**అల్వాల్, సెప్టెంబర్ 7 (నినాదం న్యూస్)** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణకై సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం రావలసిన బోనస్ అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ బోర్డ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో విద్యానగర్లోని సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ ఏరియాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలుగా జీతాలు చెల్లించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయుచున్నారని విమర్శించారు. దాదాపు 2000 మంది కాంట్రాక్టు కార్మికులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో పనిచేయుచున్నారని బోనస్ యాక్ట్ 1965 దసరా పండుగకు ఒక నెల బోనస్ జీతం రావలసి ఉండదని ఆ బోనస్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పనిచేయుచున్న కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం ఉండాల్సిన కనీస హక్కులు లేకుండా వ్యవహరిస్తున్నారని లేబర్ అధికారులు తక్షణం బోర్డు పరిధిలో ఎంక్వైరీ నిర్వహించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు కార్మికులకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడం ద్వారా సక్రమంగా జీతాలు అందే విధంగా చూడాలని,ఎక్కువ గంటలు విధులు నిర్వహించుకుంటూ కార్మికులపై పని భారాన్ని మోపుతున్నారని, కార్మికులకు చట్టప్రకారం ఉండవలసిన కనీస సౌకర్యాలు భోజన వసతులు మరుగుదొడ్లు లేకుండా ఉన్నారని అధికారులకు వివరించారు.

సెంట్రల్ లేబర్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులుబోర్డు పరిధిలో ఉన్నటువంటి కార్మికుల స్థితిగతులపైన ఎంక్వయిరీ నిర్వహించి తగు న్యాయం చేయాలని వారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సెంట్రల్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ హైదరాబాద్ డి శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇన్ఫోర్స్మెంట్ అధికారులని నియమించి కార్మికుల స్థితిగతుల పైన, కార్మిక చట్టాల అమలుపైన కార్మికులకు అమలవుతున్నటువంటి వసతుల పైన ఎంక్వయిరీ నిర్వహించి అక్రమంగా జీతాలు అందే విధంగా లీవులు అమలు అయ్యే విధంగా పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించే విధంగా పని గంటలలో వ్యత్యాసం లేకుండా తగు చర్యలు తీసుకుంటామని డి శ్రీనివాసులు యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## మహాచండి అవతారంలో అమ్మవారు



**అల్వాల్, సెప్టెంబర్ 7 (నినాదం న్యూస్):** టెంపుల్ అల్వాల్ లోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో ఏర్పాటుచేసిన నవరాత్రుల సందర్భంగా సోమవారం మహాచండి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం దేవాలయంలో సంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు



**అల్వాల్, సెప్టెంబర్7 (నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల లు భాగంగా సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ బాలా త్రిపుర సుందరి హెూమము, చండీ హెూమం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్య నిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి .ఆయన మాట్లాడుతూ పూజల్లో పాల్గొన్న వారికి శత్రు బాధ ,మానసిక ,శారీరక, ఆరోగ్య సమస్యల నివారణ , ధన ,వివాహ ,సంతాన ప్రాప్తి కలుగుతుందని తెలియపరిచారు .తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అందజేసి అన్న ప్రసాద , వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన పల్లె పరవశించిన భక్తజనం



**మల్లాపూర్, అక్టోబర్ 07, (నినాదం న్యూస్):** దుర్గాదేవి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో సోమవారం బోనాల పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మహిళలు, భక్తులు బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పు వాయిద్యాల మధ్య పల్లె చుట్టూ ఊరేగింపు నిర్వహించి ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారికి ఒడిబియ్యం, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ చల్లంగా ఉండాలని, పంటలు బాగా పండాలని భక్తులు మొక్కుకున్నారు. అమ్మవారి సేవలో భవాని స్వాములు, దుర్గాదేవి సేవ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు

## బి. ఎడ్, కళాశాలపై విచారణ చేయండి



**ఆసిఫాబాద్ అక్టోబర్ 07(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని మదర్ థెరీస ఎడ్యుకేషన్ సొసైటీ, డాక్టర్ రాజేంద్రప్రసాద్ బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ బి.ఎడ్ కళాశాలపై ఇటీవల వచ్చిన ఆరోపణలు, అక్రమాల నేపథ్యంలో బి ఎడ్ కళాశాల పై విచారణ జరిపించాలని డి.వై.ఎఫ్.%డ%ఐ,కె.వి.పి.ఎస్ సంఘాల ఆధ్వర్యంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కి సోమవారం రోజున ప్రజా ఫిర్యాదు విభాగంలో వినతి పత్రంను , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ సమర్పించారు,

## భక్తి శ్రద్ధలతో పూజలు



**అల్వాల్, సెప్టెంబర్7 నినాదం న్యూస్):** టెంపుల్ అల్వాల్ సురేష్ ఎలక్ట్రికల్ అండ్ మిత్ర బృందం తో నెలకొల్పిన అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, సురేష్, రవి, భక్తులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ భార్యకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి

### - సీపీఎం మండల నాయకులు మర్క సాంబయ్య
### - ఉద్యోగం ఇప్పించాలని ఎంపీడీవో సిహెచ్ నర్సింగరావుకు వినతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్):** ఇటీవల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి మృతి చెందిన కంటాయపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ భార్య వీరబోయిన రచనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం తొర్రూరు మండల నాయకులు మర్క సాంబయ్య కోరారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రమేష్ సతీమణి రచనతో కలిసి ఎంపీడీవో సిహెచ్ నర్సింగరావుకు ఇటీవల మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సతీమణికి ఉద్యోగం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్క సాంబయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో కంటాయపాలెం రోడ్డును డంపింగ్ యార్డ్ గా మార్చి పట్టణంలోని చెత్తనంతా రోడ్డు వెంట పోయడంతో పాత పరుపు బండికి తట్టుకొని క్రింద పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తిని హాస్పటల్ కు తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ అధికారులు మాట్లాడుతానని చెప్పి నేటి వరకు మాట్లాడకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. కంటాయపాలెం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ మరణించిన రమేష్ భార్యకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలన్నారు. రమేష్ కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని వారు అనేక సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గ్రీవెన్స్ లో కూడా జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎంపీడీవోకు తెలిపారు. వినతి పత్రం తీసుకున్న ఎంపీడీవో సిహెచ్ నర్సింగరావు స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేసి ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూరు టౌన్ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, సీపీఎం నాయకులు నరెడ్ల జితేందర్ రెడ్డి, ఎండి నజీర్, చిరబోయిన శ్రీనివాస్, మట్టపల్లి నరేష్, కుటుంబసభ్యులు విరబోయిన కుమారస్వామి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డిపోలో బతుకమ్మ వేడుకలు

**చింతపల్లి, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది బతుకమ్మ వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేస్తాయని అన్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకునే గొప్ప పండుగ అని బతుకమ్మ విశిష్టతను వివరించారు. మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడి అలరించారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూం ప్రారంభం

## సినీ నటుడు సుమన్





**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలో ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో షోరూంను సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు అనంతరం నూతన షాపు ప్రారంభ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న షో రూమ్ లో 11వ బ్రాంచ్ వనపర్తి లో నిర్వహించడం ఈ ప్రాంతానికి ఎంతో నాణ్యమైన కాటన్ దుస్తులు ప్రజలకు అందుబాటులో తీసుకురావడం చాలా సంతోషాన్నిస్తుందని ఈ సందర్భంగా ప్రేక్షకులతో సుమన్ సందడి చేశారు అలాగే సరసమైన




ధరలకు అతి తక్కువ రేట్లతో ప్రజలకు అందుబాటులో వెలుస్తున్న షో రూమ్ లో ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలని సూచించారు

అనంతరం షాపు నిర్వాహకులు సూరారెడ్డి సినీ నటుడు సుమన్ ను శాలువాతో సత్కరించారు షాపు ప్రారంభోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ ఏఐసీసీ కోఆర్డినేటర్ ఆదిత్య రెడ్డి ఓబీసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవి మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ లక్కాకుల సతీష్ రామ్ రెడ్డి రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రాచాల యుగంధర్ గౌడ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లను ను అప్పగించిన ఎస్ఐ సిహెచ్. నరేష్







**గరిడేపల్లి అక్టోబర్ 07(నినాదం న్యూస్):** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కనిపెట్టి భాధితులకు అందజేసిన ఎస్ఐ సిహెచ్ నరేష్. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన మహిళ అనంతు ప్రమీల,తడికమల్ల ప్రవీణ్ మరియు కాల్వపల్లి గ్రామానికి చెందిన కొల్లి ఆశీర్వాదం ఈ ముగ్గురు కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్న ఫోన్లను ఆధునిక సాంకేతికత ద్వారా తిరిగి భాదితునికి అందజేయటం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటె కనుక పోలీసు స్టేషన్ సంప్రదిస్తే పోయిన ఫోన్ సిఈఐఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చున్నారు. అలాగే తమ వస్తువుల పట్ల ఎవరు అజాగ్రత్తగా ఉండకూడదని ఆయన సూచించారు.తమ ఫోన్లను తిరిగి అప్పజెప్పినందుకు ఎస్సై నరేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన కానిస్టేబుల్ ప్రవీణ్ ని ఎస్ఐ అభినందించారు.

# ఎంఎల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రశ్నించే గొంతునవుతా..

## ఎంఎల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**భీమదేవరపల్లి అక్టోబరు 7 (నినాదం న్యూస్):** మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ పట్టబద్రుల ఎంఎలిసి ఎన్నికలలో తనను గెలిపించి శాసన మండలికి వంపిస్తే ఉద్యోగులు నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతున వుతానని ఎంఎల్సి స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని ఎస్ ఆర్ కె పాఠశాల ఆవరణంలో విలేకరులతో మాట్లాడారు. ట్రస్మా మాజీ అధ్యక్షులు, ముఖ్య సలహాదారుగా వివిధ సంఘాలలో పనిచేసిన అనుభవంతో గతంలో ఎంఎల్సి అభ్యర్థిగా పోటీలో ఉన్నానని, బిఆర్ఎస్ పార్టీ రాజకీయ సమీకరణల నేపథ్యంలో చివరి నిమిషంలో టికెట్ కేటాయించకపోవడంతో పోటీ నుండి తప్పుకున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన పొరపాటు పునరావృతం కాదని, ఈసారి పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రస్తుత ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోవడంలేదని, నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి నిర్లక్ష్యంగా చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగుల పెన్షన్ ఇతర బెన్ఫిట్స్ అందడంలేదని తాను శాసనమండలిలో వారి తరుపున పోరాటం చేస్తానన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అందక పోవడంతో విద్యార్థుల చదువులపై ఆ ప్రభావం పడుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నామని, ఎంఎలిసి గెలిచిన వెంటనే సమస్యల వరిష్కారానికి కృషిచేస్తానన్నారు. పట్టబద్రులందరూ నవంబర్ 6లోగా తమ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి, బుర్ర రాజేందర్, నమ్మిరెడ్డి, నరసింహరెడ్డి, దస్తరి ఉమామహేశ్వర్, రమేష్, మల్లేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ చైర్మన్ ను సన్మానించిన గంగపుత్రులు



మంథని అక్టోబర్ 7 (నినాదం న్యూస్ )
గంగపుత్ర ముద్దుబిడ్డ తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను మంథని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం మంథని పట్టణంలోని తమ్మచెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదరవేన లక్ష్మణ్, అంకరి శివ మురళి, అంబటి గట్టయ్య, అటికేటి నరేష్, అంకరి లింగయ్య, రానవేణ చరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి బోరు వేయించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని 27 28వ వార్డు నందు గల సాయి నగర్ కాలనీ వెంగళరావు నగర్ కాలనీ పార్కులోని మొక్కల సంరక్షణతో పాటు కాలనీవాసుల నీటి అవసరాల దృశ్య బోర్ వేయించారు కాలనీవాసులు గతంలో బోరు వేయించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులను అధికారులను కోరినప్పటికీ పట్టించుకోని పాపాన స్థానిక 27వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దేవమ్మ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కోట్ల రవి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి స్పందించిన ఎమ్మెల్యే బోరుమో వేయించడానికి ముందుకు రావడంతో సోమవారం బోరు వేయించారు ఈ సందర్భంగా కాలనీవాసులు రెండించుల బోరు నీళ్లు పడడంతో ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు కాలనీవాసులు వినోద్ గౌడ్ శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ గర్రేపల్లి పురుషోత్తం విగ్రహావిష్కరణ

### ముఖద్వారాన్ని ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు



**సుల్తానాబాద్, అక్టోబర్ 07 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి గ్రామంలో స్వర్గీ య గర్రేపల్లి పురుషోత్తంవిగ్రహాన్నిపెద్దపల్లి ఎమ్మె ల్యే విజయరమణరావుఆవిష్కరించారు.అనం తరంకీ.శే గర్రేపల్లిపురుషోత్తంజ్ఞాపకార్థం నూత నంగా నిర్మించిన గ్రామముఖ ద్వారాన్ని ప్రారంభిం చి తదుపరి పురుషోత్తం కుటుంబ సభ్యులను ఎ మ్మెల్యే అభినందిస్తూఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో కీ.శే గర్రేపల్లి పురుషోత్తం సతీ మణి శారద వారి కుటుంబసభ్యులు ఉన్నారు.
అనంతరంశ్రీవేణుగోపాలస్వామివారి చక్ర ప్రతిష్ఠ కళ్యాణోత్సవంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే ....సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహిస్తు న్న చక్ర ప్రతిష్ఠ కళ్యాణోత్సవంలో పాల్గొని వేణు గోపాల స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజ లు నిర్వహించారు.అంతకు ముందు ఎమ్మెల్యే కి వేణు గోపాలస్వామిదేవాలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అలాగే పలు దు ర్గామాత అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, భక్తులు,గర్రెపల్లి గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను అధికారులు పరిశీలించి పరిష్కారం దిశగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ అక్టోబర్ 7 (ప్రభన్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం బజార్ వాడి, సందీప్ నగర్, బ్రాహ్మణవాడ కు చెందిన ప్రజలు ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారము నిర్వహించు కొనుటకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం మొట్లగూడ గ్రామానికి చెందిన ఎనగందుల సంచి తాను కంప్యూటర్లో పి జి డి సి ఏ చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామానికి చెందిన బొమ్మన రాజయ్య తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం లంజన్ వీర గ్రామానికి చెందిన నగోష మోతిరామ్ తన కుటుంబ సభ్యులలో భూ సంబంధిత వివాదంలో న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడిమండలం పునుగూడ గ్రామానికి చెందిన ఉయక గిర్జుబాయి తన భర్తకు ఖమాన గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేసి పట్టా ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం సరాండి గ్రామానికి చెందిన కుశ్నపల్లి నారాయణ తన పేరిట గల పట్టా భూమి వివరాలు నమోదు చేసి నూతన పట్టా పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం కరంజి వాడ గ్రామానికి చెందిన రాథోడ్ శ్రీనివాస్ తన పేరిట గల ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూమికి సంబంధించి రైతు భరోసా డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం చంద్రపెల్లి గ్రామానికి చెందిన దుర్గం మారుతి తాను ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసి ఉన్నందున వైద్య కళాశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఇప్పల్ నవేగం గ్రామానికి చెందిన గుమ్మల విద్యాసాగర్ తనకు దివ్యంగా పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# అమ్మవారి పూజలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 07(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు పూజలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని నవరాత్రులలో ఐదవ రోజు తల్లి స్కందమాతగా అమ్మవారిని ఎరుపు పసుపు పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందుకే నవరాత్రి అయిదో రోజున ఎర్ర గులాబీలు, పసుపు బంతి పువ్వులను సమర్పించడం చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. నవరాత్రులు అమ్మవారి పూజించడం ద్వారా కష్టాలు తొలగి సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయన్నారు.



# దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి: రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07( నినాదం న్యూస్):** దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు .సోమవారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో కొలువై ఉన్న అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... పూర్వీకుల నుండి అమ్మవారిని ప్రతిష్టించి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎలుగూరి అలివేలు చంటిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న నాయక్, జామాల్ పూరి,పండరి నాథ్, జమాల్ పూరి బాలేశ్వర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొబ్బిళ్ళ కరుణాకర్ ,కొప్పుల సతీష్, కూతురు సతీష్, శ్యామల శివ, రావుల ఫణి, బాలాజీ, వీరేష్ ఆకుల సింధు, యశస్విని, ఇతరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తీరు.. నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లుంది

**ఎస్సీ వర్గీకరణ చేయకుండ టీచర్ పోస్టులను భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే**
**రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ ఈ నెల 9న రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు**
**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ మాదిగ**



**చేవెళ్ల /శంకర్ పల్లి అక్టోబర్ 07(నినాదం న్యూస్):** సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు.సోమవారం చేవెళ్ల నియోజక`వర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో (నినాదం న్యూస్) పాత్రికేయుని తో కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ “ మాదిగల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమని అన్నారు. మాల నాయకుల బ్లాక్ మెయిల్ కు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టులన్నీ మాలలకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని అన్నారు. దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు. రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి కలెక్టర్ కార్యాలయాల వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలులో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో నిరుద్యోగులు, విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పెండింగ్ జీతాలు చెల్లించాలి

**గడిచిన ఏడు నెలలుగా జీతాలు అందకపోవటంతో ఇబ్బందులు**

**ఖానాపూరం గ్రామపంచాయతీ సిబ్బందికి సిపిఐ పార్టీ అండగా ఉంటుంది..**

**సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి...**



**కోదాడ(అనంతగిరి), అక్టోబర్ 6(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామపంచాయతీ 5 గురు సిబ్బందికి గడిచిన ఏడు నెలల జీతాలు పెండింగ్లో ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వారికి జీతాలను చెల్లించాలని సిపిఐ పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.... అధికారులు చేసిన తప్పిదం వల్ల ఎకౌంట్లో వారికి జీతాలు పడలేదని దీంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సాంకేతిక సమస్య తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించాల్సిన అధికారులు అలసత్వంగా ఉండటం సరైనదే కాదన్నారు. జీతాల మీద బతికే ఆ సిబ్బంది ఐదుగురు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఇదే విషయమే వారు మా దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తక్షణమే వారు జీతాలను చెల్లించని పక్షంలో వారి తరపున ఉద్యమం చేయబడతామని హెచ్చరించారు.

# కుటుంబ సర్వే ఆన్లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్):** పైలెట్ ప్రాజెక్టుగా తీసున్న తెలంగాణ కుటుంబ సర్వే వివరాలు ఆన్లైన్ లో జాగ్రతగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలక్టర్ ఛాంబర్ లో కుటుంబ సర్వే బృంద సభ్యులతో సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా వనపర్తి మున్సిపాలిటీ లోని 10 వ వార్డు, మండలములోని అంజనగిరి గ్రామాల సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. అంజనగిరి లో 223 కుటుంబాలు, మున్సిపాలిటీ లోని 10 వ వార్డులో 771 కుటుంబాలు సర్వే పూర్తి అయినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. స్పందించిన కలెక్టర్ సేకరించిన వివరాలు ఆన్లైన్ లో జాగ్రతగా నమోదు చేయాలని, ఫోటోలు ఎవరికి వారివి జాగ్రత్తగా నమోదు చెయ్యాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలు నమోదు చేశాక ర్యాండముగా చెక్ చేయాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# నూకల నరేష్ రెడ్డి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్న ప్రజలు

**- ప్రజల పక్షాన పోరాడే ప్రజా నాయకుడు**

**- ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు**



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 07(నినాదం న్యూస్ ):** ప్రజా నాయకుడు నూకల నరేష్ రెడ్డి 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రజల పక్షాన పోరాడి వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉమ్మడి జిల్లాలలో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకుడు అకాల మరణం చెందడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పురుషోత్తమయా గూడెంలోని నివాసంలో నూకల నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని, కుమారుడు నూకల అభినవ్ రెడ్డిని పరామర్శించడం జరిగింది. దేవుడు ఆ కుటుంబాన్ని ప్రసాదించి మరింత ఓపిక ధైర్య సహసాలను కలగజేసే విధంగా చూడాలన్నారు.

## వైన్ షాప్ లపై జిల్లా కలెక్టర్కు వినతి పత్రం



**కాటారం అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో వైన్ షాపుల్లో బ్రాండెడ్ బీర్లు, క్వార్టర్లు కౌంటర్లో ఇవ్వకుండా స్టిక్కరింగ్ చేసి 20 రూపాయలు అదనంగా బెల్టు షాపులకు విక్రయిన్నారని, బెల్ట్ షాప్ నిర్వాహకులు 30 నుండి 40 రూపాయల వరకు అదనంగా విక్రయిస్తున్నారని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన రామిల్ల రాజబాబు తక్షణం స్పందించిన జిల్లా కలెక్టర్ కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో వైన్ షాపుల్లో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ ఈ ఎస్ ను ఆదేశించారు నిర్దేశిత ధరల కంటే అదనపు ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం



**చేవెళ్ల/శంకర్‌పల్లి అక్టోబర్ 07(నినాదం న్యూస్):** చెవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఎనిమిదవ వార్డు ఫతేపూర్ లో బిజెపి నాయకుడు శంకర్ గృహప్రవేశానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరయ్యారు.అనంతరం సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇంటి యజమాని శంకర్, మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, జంగయ్య పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి లాప్ టాప్ బహుకరించిన మంగలి యాదగిరి



**చేవెళ్ల అక్టోబర్07 (నినాదం న్యూస్):** చేవెళ్ల గ్రామానికి చెందిన కందాడ సాయన్న కూతురు హిందు కాలోజీ కళాశాలలో ఉచిత ఎంబిబిఎస్ లో సీట్ సాదించిన హిందుకి దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు,చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి అభినందించారు. అనంతరం వారికి నూతన లాప్టాప్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే విజయం తప్పకుండా సాధించవచ్చు అని అన్నారు. కష్టపడి చదివే వారికి పేదరికం అడ్డు కాదని హిందూ నిరూపించిందని ఆమెను ప్రశంసించారు. కష్టపడి చదివే వారికి దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు, ఎల్లప్పుడూ ఉంటాయని అలాగే తన వంతు సాయం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

# పోలీస్ పహారా నడుమ తిమ్మన కుంట సర్వే పనులు..

### -క్షేత్రస్థాయిలో పరిశీలించిన సబ్ కలెక్టర్ , డిఎస్పి, ఇతర అధికారులు





**కాటారం, అక్టోబర్ 07 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కేంద్రానికి చెందిన తిమ్మన్న కుంట సర్వే పనులు ఉద్రిక్త వాతావరణంలో కొనసాగుతున్నాయి. దీంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డిలు సంబంధిత అధికారులతో సర్వే పనుల వద్దకు వెళ్లి హద్దులు ఏర్పాటుతో పాటు సంబంధిత రైతుల సమస్యలను నేరుగా విన్నారు. ఇప్పటికే తిమ్మన్నకుంట సర్వే పనులు నిర్వహిస్తుండ డంతో కొంతమంది గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో సర్వే పనులు నిలిపి వేయవద్దనే ఉద్దేశ్యంతో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డిల పర్యవేక్షణలో దగ్గరుండి సర్వే పనులను కొనసాగించారు. అయినను కూడా సంబంధిత రైతులు హద్దుల ఏర్పాటు విషయంలో సంశయానంగా ఉన్నట్లు సమాచారం. ఎలాంటి గొడవలు జరుగకుండా అధికారుల పర్యవేక్షణలో తిమ్మన్న కుంట హద్దులు ఏర్పాటుకు సర్వే పనులు కొనసాగుతున్నాయి. మరికొన్ని రోజుల్లో పూర్తి స్థాయిలో తిమ్మన్న కుంటకు సంబంధించిన పూర్తి స్థాయి సర్వే పూర్తయి అధికారులు హద్దులు కేటాయించనున్నారు. తిమ్మన్న కుంటను అనుకొని ఉన్న రైతులు, స్థానికులు భూమి విషయంలో తగ్గకుండా తమకు అన్యాయం జరుగుతున్నట్లు అధికారులకు తెలియజేశారు. సర్వేలో కాటారం తహశీల్దార్ ఎ. నాగరాజు, కాటారం సిఐ ఈ నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు, రెవెన్యూ గిర్దావర్ వెంకన్న, సర్వే అధికారులు గణేష్ జాదవ్, వినయ్, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ పఖీర్ ఖాన్, ఇతర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి..



**చేవెళ్ల అక్టోబర్ 07(నినాదం న్యూస్):** కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దుద్దాగు గ్రామానికి చెందిన గూడెం శ్రీనివాస్ తండ్రి రామచంద్రయ్య వయసు 42 సంవత్సరాలు వృత్తి ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. రోజు లాగానే సోమవారం ఉదయం, తేదీ 07.10.2024 నాడు 9 తొమ్మిది గంటలకు సమయంలో న్యాలట గ్రామ పరిధిలో గల సుచేరి ఫామ్స్ నందు ఎలక్ట్రీషియన్ వర్క్ చేయుటకు వెళ్ళినాడు. అక్కడ ట్రాన్స్ఫారం నుండి ఎంసీ కి కలెక్షన్ ఇచ్చి దాని నుండి సింగల్ ఫేస్ నుండి వెల్డింగ్ మిషన్ కు కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయాడు. అతనితో పాటు పనిచేస్తున్న వ్యక్తులు,చికిత్స కొరకు చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్ట మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తరలించారు. అక్కడ డ్యూటీ డాక్టర్ చెక్ చేసి మృతుడు చనిపోయినట్లు తెలపగా అక్కడనుండి మృతున్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. ఈ ఘటనపై మృతుడు (శ్రీనివాస్) తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలి

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల శాఖ కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద భార్య నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, ఈ దేవదానం పాల్గొని మాట్లాడుతూ గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ఈ దాడుల వలన సుమారు 42,000 మంది పిల్లలు, మహిళలు ఈ యూద్ధం వల్ల చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ ఈ యుద్ధాన్ని ప్రారంభించి సంవత్సరం పూర్తికావస్తుందని వామపక్ష పార్టీల కేంద్ర కమిటీల పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం నిర్వహించామని పేర్కొన్నారు. ఇప్పటికైనా అమెరికా దాని మిత్ర దేశాలు ప్రపంచంలో శాంతిని నెలకొల్పాలని యుద్ధాన్ని ప్రోత్సహించ్ కూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ నాయకులు రావుల స్వాతి, మల్లారెడ్డి, కరుణాకర్, కే శీను, ఆంజనేయులు, నరసింహులు, సాధులు, భాష, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల /శంకర్‌పల్లి: అక్టోబర్ 07: ( నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ గా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఇటీవల నియమితులయ్యారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూల బోకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి ప్రజల మన్ననలు పొందుతూ వాళ్లకు సహాయ పడుకుంటూ ప్రభుత్వం పరంగా ఏ సహాయమైనా చేయడానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మండల సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాశెట్టి మోహన్, గోవర్ధన్ రెడ్డి, రవీందర్ ఉన్నారు.

### సొంత డబ్బులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన

# మ్యాడిమాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి





**చేవెళ్ల అక్టోబర్ 07 (నినాదం న్యూస్ ):**గుంతల రోడ్డులో కంకర తేలిన రహదారిపై నిత్యం ప్రజలు పడుతున్న అవస్థలు చూడలేక,సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు చేయించిన, మ్యాడిమాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి గ్రామ ప్రజల చేత ప్రశంసలు పొందుతున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని మ్యాడిమాలలో ప్రజలు రోడ్డు బాగాలేక వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. చేవెళ్ల మీదుగా హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి, ముడిమ్యాల చౌరస్తా నుంచి గ్రామం వరకు రహదారిపై పెద్ద పెద్ద గుంతలతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కంకర తేలి వాహనదారులకు రాకపోకలు సాగించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు.



నడుచుకుంటూ వెళ్లే పాదాచారులు దుమ్ము ధూళితో సతమతమవు తున్నారు. గ్రామ ప్రజల ఇబ్బందులను గమనించిన పి ఏ సి ఎస్ చైర్మన్ గొనె ప్రతాపరెడ్డి మ్యాడిమాల గ్రామం నుంచి, ప్రధాన రహదారి వరకు పెద్ద పెద్దగా ఉన్న గుంతలను సీసీతో పూడ్చడంతో పాటు ఇరువైపులా మొరం పోయించారు. 2 కిలో మీటర్లు ఉండే ఈ రోడ్డుపై భారీ గుంతలు పడడంతో నిత్యం ప్రమాదాలు జరిగేవని, రిపేర్లు చేయించిన ప్రతాప్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ వాజిద్, మాజీ ఎంపీటీసీ బూర్ల సాయినాథ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, నేతలు ఖాజమోయినుద్దీన్, గోనె జంగారెడ్డి, మల్గని సత్యం, ఎండీ హఫీజ్, గౌడిచర్ల మాణిక్యం, శ్రీనివాస్, చానా పాషా తదితులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కారం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 07 నినాదం న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాలను భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రాములు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ అన్ఎంప్లాయిడ్ అసోసియేషన్ ప్రతినిధులు తమ దరఖాస్తులో జాబ్ క్యాలెండర్ ద్వారా నిర్వహించబోయే డి.ఎస్.సి. లో ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆప్ జిల్లా అధ్యక్షులు నల్ల నాగేంద్ర ప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ లో గల తోళ్లవాగును ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి పరిసర ప్రాంతాల ప్రజలను వరద ముప్పు నుండి రక్షించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణం 2వ వార్డు గ్రౌండ్ బస్తివాసులు తమ బస్తీలో ఒక వ్యక్తి దారి ఆక్రమించుకొని బోర్ ఏర్పాటు చేసి, వాటర్ సంపు నిర్మించుకుని నడిచేందుకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఈ విషయము తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్. ఎం. పనిచేసిన బొలిశెట్టి వేణు 2023-24 ఒకేషనల్ సెలెక్షన్ మొదటి పోస్టులు జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన మేరుగు గట్టయ్య తాను క్యాతనపల్లి శివారులో కొనుగోలు చేసిన భూమికి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం మాల గురజాల గ్రామానికి చెందిన దుర్గం సుధీర్ తాను ధరణి పోర్టల్ లో పట్టా భూమిగా అని సవరించాలని ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నానని, పరిశీలించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం వెల్గనూరు గ్రామానికి చెందిన కుటికెల అశోక్ తాను వాటర్ మెన్, ఇంటి బిల్లులు వసూలు పని చేస్తున్నానని, తనకు అదనపు కరెంటు పని అప్పగించడంతో తన విధులు సక్రమంగా నిర్వహించలేకపోతున్నానని, తన విధులు చేసుకునేలా అవకాశం ఇవ్వాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 30 దరఖాస్తులు అందాయని, దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయడమైనది.



# కొల్చారంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పర్యటన







**కొల్చారం అక్టోబర్ 7 (నినాదం న్యూస్)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కోల్చారంలో సోమవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండలంలోని వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలోని దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకుని. అనంతరం మండల కేంద్రమైన కొల్చారంలోని కోతుల చెరువు గట్టుపై నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాల ప్రారంభించారు అనంతరం వీరభద్ర దుర్గాభవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక శివాలయంలోని అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్, యువత విభాగం అధ్యక్షుడు కోనాపురం సంతోష్ రావు,టిఆర్ఎస్ నాయకులు ఉమా రాజాగౌడ్, ప్రవీణ్ కుమార్,చిన్న రాములు, జూలకంటి సంగమేశ్వర్, ఆశన్న గారి ఆంజనేయులు, నరేందర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ ఎందుకుల కృష్ణ, పాంద్ర వెంకటేశం, ప్రజలు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో పిర్యాదిదారుల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ



**ఆసిఫాబాద్ అక్టోబర్ 07(నినాదం న్యూస్ )** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డివి శ్రీనివాస్ రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలు స్వీకరించినారు.సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేసినారు . ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని తెలిపారు , వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. డివి శ్రీనివాస్ రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## దాడిచేసిన వారిపై కేసు నమోదు..

**బెల్లంపల్లి అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం ఘనపూర్ గ్రామస్తుడైన అంగళి శేఖర్,అంగళి వెంకటస్వామి లపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నెన్నెల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 9:30 సమయంలో బాదితులు ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై ఘనపూర్ నుంచి నెన్నెలకు పత్తిమందుల కొరకు ఫెర్టిలైజర్ షాపుకు వెల్లి తిరిగి గ్రామానికి వెళుతుండగా నెన్నెల వైన్ షాప్ సమీపంలో కొంతమంది వ్యక్తులు వారి బైకెలను రోడ్డుపైన అడ్డంగా పెట్టగా,శేఖర్ ఆ బైకులను తీయమని వారిని అడగడంతో వారంతా తాగిన మత్తులో వారు ఇష్టం వచ్చినట్లు భూతులు తిడుతు బాదితులను దగ్గరలో ఉన్న కర్రలతో కొట్టినట్లు బాదితులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తాండూరు మండలం కాసిపేట గ్రామస్థులైన ముద్దం అనిల్,ముద్దం సాగర్,అస్ప సంజయ్,వారి స్నేహితులు కొంతమంది పై ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 11వ వార్డులో వీధిలైట్లు ఏర్పాటు



**బెల్లంపల్లి అక్టోబర్ 7 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి పట్టణంలోని11వ వార్డులో స్థానిక బస్తీవాసుల అభ్యర్థన మేరకు సోమవారం వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎన్నో సంవత్సరాల నుండి విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,అక్కడి ప్రజల అభ్యర్థన మేరకు దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వాటికి కొత్తగా ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఈడి సూపర్ వైజర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక



## అధ్యక్షులు రాజేష్ కు ఘన సన్మానం

**బెల్లంపల్లి అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ఐటిడిఎ ఆదివాసీ భవన్ లో ఆదివాసీ కొలవార్ సంఘం సభ్యులు దళిత సంఘాల ఐక్యవేదిక నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దళితరత్న కుంభాల రాజేష్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆయన దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులుగా నియమితులవడం తమ దళిత,గిరిజన సంఘాలకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆయన హయాంలో దళిత,గిరిజన సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు సుంకె క్రిష్టయ్య,రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్స గోపాల్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కమ్మరి భీమయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపూరి రఘు,జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల రాజమొగిలి,మీసాల అశోక్,బెల్లంపల్లి మండల అధ్యక్షులు నాయిని

# వైద్య శిబిరానికి విశేష స్పందన





**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 07 నినాదం న్యూస్** మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ హరీష్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరంలో 115 మందికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం తో పాటుగా ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ప్రబలుతున్న జ్వరాలు అసంక్రమణ వ్యాధులు నివారించడా నికి వ్యాధులను తొందరగా గుర్తించి చికిత్సలు చేయడానికి వైద్య శిబిరములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా పొగాకు ఉత్పత్తులు వాడడం నిషేధించాలని పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని జీవనశైలిలో మార్పుల వలన మనకు షుగర్, బిపి, క్యాన్సర్ లాంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నందున జీవనశైలిలో మార్పులు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ ప్రకాష్ నాయక్, డాక్టర్ ఎస్. అనిత,డాక్టర్ అనిల్, డాక్టర్ కృపా, డాక్టర్ శివ ప్రతాప్, డాక్టర్ రమ్య, డాక్టర్ శేఖర్, ఆర్ బి ఎస్ కే సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత మంచిర్యాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు, అదేవిధంగా ఎనీ మియా ముక్తి తెలంగాణ లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. లక్ష్మణ్ పర్యవేక్షకుడు పద్మ డిపిహెచ్ఎల్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# జిల్లాలో సిఎం కప్ టార్చ్ ర్యాలీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 7 (నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3వ తేదీన రాష్ట్రంలోని జిల్లాలను కలుపుతూ ప్రారంభించిన సి.ఎం. కప్ టార్చ్ ర్యాలీ జిల్లాలో కొనసాగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ప్రారంభమైన ర్యాలీ నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం వద్ద ముగిసిందని తెలిపారు. జిల్లాలో బెల్లంపల్లి చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, గుడి పేట నుండి నిర్వహించిన ర్యాలీలో 13వ పటాలము కమాండెంట్ వెంకట రాములు, డిఎస్పి నాగేశ్వరరావు, ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్పోర్ట్స్ అథారిటీ డి.డి. అలెక్స్, నోడల్ అధికారి–ఇన్స్పెక్టర్ మధు, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ అధికారి దుర్గాప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.








# జిల్లాలో షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

జిల్లాలో షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల టౌన్ అక్టోబర్ 7 (నినాదం న్యూస్): జిల్లాలో షెడ్యూలు తెగల ప్రాంతాల అభివృద్ధిపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగారాంలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని షెడ్యూల్డ్ తెగల ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు కొరకు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో విద్యుత్ శాఖ సంబంధించిన వంగిన / విరిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడే/తెగిన విద్యుత్ తీగలు, సబ్ స్టేషన్ల ఏర్పాటు, 3 ఫేజ్ ఇతర సమస్యలు, షెడ్యూల్డ్ తెగల నివాసాలకు విద్యుత్ కనెక్షన్లు ఇతర పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. గ్రామపంచాయతీ అంతర్గత రహదారులు మండల కేంద్రానికి అనుసంధానం చేస్తూ రహదారుల నిర్మాణాలు, పాక్షికంగా దెబ్బతిన్న అంతర్గత రహదారులు, వంతెనల మరమ్మతు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మిషన్ అంత్యోదయ పథకంలో భాగంగా షెడ్యూల్డ్ తెగల గ్రామాలలో ఉన్న ఖచ్చా ఇండ్లను గుర్తించాలని, ఆయా గ్రామాలలోని ఇండ్లకు త్రాగునీటి సరఫరా, వాటర్ ట్యాంకులు, మిషన్ భగీరథ కనెక్షన్లు, పైపులైన్లు పూర్తి వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండేలా ప్రణాళిక రూపొందించాలని, అవసరమున్న ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, మొబైల్ నెట్వర్క్, ఫిష్ పాండ్స్, గ్రామపంచాయతీ కార్యాలయాలకు భవనాలు, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన అభివృద్ధి పనులు, సామాజిక అభివృద్ధి కొరకు గ్రామాలలో అందుబాటులో ఉన్న భూముల వివరాలు ఇతర అన్ని వర్గాలలో అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జిల్లాలో కనీసం 500 మంది జనాభా కలిగిన గ్రామాలలో 50 శాతం కంటే ఎక్కువ షెడ్యూల్డ్ తెగల వారు ఉన్న గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఇందులో జిల్లాలోని దండేపల్లి మండలంలో తానిమడుగు, రాజుగూడ, కర్ణపేట, లింగాపూర్, హాజీపూర్ మండలంలో చిన్న గోపాల్ పూర్, జన్నారం మండలంలో లోతొర్రే, హాస్టల్ తండా, కొత్తపేట, మల్యాల్, సింగరాయిపేట, కాజీపేట మండలంలో మామిడిగూడ (తండా), గట్రావుపల్లి, లంబడి తండా (కె), లంబడి తండా (డి), సోనాపూర్, వెంకటాపూర్, మద్దిగూడ, మందమర్రి మండలంలో పులిమడుగు, నెన్నెల మండలంలో కొత్తూర్, నర్సాయిపేట, జంగల్ పేట, వేమనపల్లి మండలంలో నాగారం గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎ. డి. ఈ. బాలకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.